





keratam.in
www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
ఆదివారం,18 డిసెంబర్ 2022 పేజీలు : 08


## నేడే టియుడబ్ల్యూజే
వివరాలు 2, 3 పేజీల్లో

# జిల్లా మహాసభలు



## తెలంగాణపై
# విషం చిమ్మొద్దు..
వివరాలు 2, 3 పేజీల్లో

'తెలంగాణ ప్రాంత ప్రజలకు ఉద్యమాలు కొత్తకాదు.. స్వరాష్ట్రంగా ఏర్పడిన అనతి కాలంలోనే సంక్షేమంలో విరాజిల్లుతూ యావత్ దేశానికి ఆదర్శంగా అన్నింటా అగ్రపథాన దూసుకెళుతున్న తెలంగాణ రాష్ట్రంపై విషం చిమ్మొదు.. మీ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోయే పరిస్థితుల్లో తెలంగాణ సమాజం లేదు... ముమ్మాటికీ షర్మిల బీజేపీ వదిలిన బాణమే.. తెలంగాణ ప్రాంతంలోని వనరులను రక్షణ స్టీల్‌ప్లాంట్ పేరుతో దోచుకున్న చరిత్ర మీ కుటుంబానిదే.. మీ అయ్య వైఎస్ఆర్ రక్తం మరిగిన పులి..నీ అన్న మాట మీట నిలబడదు.. ప్రపంచ పటంలో తెలంగాణను నిలిపిన ధీశాలి మా సీఎం కేసీఆర్.. మీ వ్యాఖ్యలువిని మహిళా లోకం సిగ్గుపడుతోందని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు.





# తెలంగాణపై విషం చిమ్మొద్దు..

## వైఎస్ షర్మిలకు స్ట్రాంగ్ కౌంటరిచ్చిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

- ◆ముమ్మాటికీ బీజేపీ వదిలిన బాణమే షర్మిల
- ◆తెలంగాణ ప్రాంత వనరులను కొల్లగొట్టిన చరిత్ర మీది..
- ◆మీ విద్వేష కుట్రలను తెలంగాణ ప్రజలు నమ్మరు..
- ◆మీ అయ్య రక్తం మరిగిన పులి...
- ◆మాట మీద నిలబడని వ్యక్తి మీ అన్న
- ◆కోట్ల మంది ప్రజల గుండె చప్పుడు మా సీఎం కేసీఆర్
- ◆నీ వ్యాఖ్యలు చూసి మహిళా లోకం సిగ్గుపడుతోంది..
- ◆విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ధ్వజం
- ◆మీ చర్యలతో వైఎస్ ఆత్మ ఘోషిస్తుంది..
- ◆పవిత్ర బైబిల్ పట్టుకుని మతోన్మాద బీజేపీ పంచన చేరతారా?
- ◆షర్మిళ బలిపశువు కావడం ఖాయం..జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు జోస్యం

వనం నాగయ్య, కెరటం న్యూస్



**'తెలంగాణ ప్రాంత ప్రజలకు ఉద్యమాలు కొత్తకాదు.. స్వరాష్ట్రంగా ఏర్పడిన అనతి కాలంలోనే సంక్షేమంలో విరాజిల్లుతూ యావత్ దేశానికి ఆదర్శంగా అన్నింటా అగ్రపథాన దూసుకెళుతున్న తెలంగాణ రాష్ట్రంపై విషం చిమ్మొదు.. మీ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోయే పరిస్థితుల్లో తెలంగాణ సమాజం లేదు... ముమ్మాటికీ షర్మిల బీజేపీ వదిలిన బాణమే.. తెలంగాణ ప్రాంతంలోని వనరులను రక్షణ స్టీల్‌ప్లాంట్ పేరుతో దోచుకున్న చరిత్ర మీ కుటుంబానిదే.. మీ అయ్య వైఎస్ఆర్ రక్తం మరిగిన పులి..నీ అన్న మాట మీట నిలబడడు.. ప్రపంచ పటంలో తెలంగాణను నిలిపిన ధీశాలి మా సీఎం కేసీఆర్.. మీ వ్యాఖ్యలువిని మహిళా లోకం సిగ్గుపడుతోంది...'** అంటూ వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఘాటుగా కౌంటరిచ్చారు. శనివారం ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, తదితరులతో కలిసి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలకాంశాలను మీడియా సమావేశంలో ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తూ మిగతా రాష్ట్రాలకు దిక్సూచీగా మారిన నేపథ్యంలో బీజేపీ అనేక విధాలుగా తమ కుట్రలను, విద్వేషాలను రగిల్చేందుకు కుటిలయత్నాలు చేస్తోందన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా వారి ఆటలు తెలంగాణలో సాగవన్నారు. పైకి చెప్పకపోయినా షర్మిల బీజేపీ పుట్టలోని పామేనని స్పష్టం చేశారు. షర్మిల అనేక మార్లు తన స్థాయి మరిచిపోయి మాట్లాడుతున్నారని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. తన తండ్రి కన్నా పెద్దవయసు కలిగిన సీఎం కేసీఆర్ పట్ల మాట్లాడటం సరికాదన్నారు. నాలుగున్నర కోట్ల మంది ప్రజల ప్రదాతను నిర్లక్ష్యంగా మాట్లాడటం సరికాదని షర్మిలకు హితవు పలికారు. మీ మాటలు వింటూ మహిళా లోకం సిగ్గుపడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవానలి షర్మిలకు ఎమ్మెల్సీ మధుసూదన్ సూచించారు.

**మీ అయ్య రక్తం మరిగిన పులి..**

షర్మిల మాట్లాడినప్పుడల్లా తన తండ్రి పులి అంటూ సంబోధిస్తోందనీ, నిజంగా ఆయన పులేననీ, కాకపోతే మనుషుల రక్తం మరిగిన పులి అంటూ ఎద్దేవా చేశారు. వైఎస్ అధికారంలో ఉన్న సమయంలో జానెడు ఇంటి జాగా ఇస్తే ఇండ్లు నిర్మించుకుంటామని నిరుపేదలు ముదిగొండలో దీక్షకు దిగిన సమయంలో అన్యాయంగా పోలీసులతో కాల్పులు జరిపించి ఏడుగురిని పొట్టన పెట్టుకున్నాడని గుర్తుచేశారు. అడవిలో ఉన్న నక్సల్స్‌ను చర్చల పేరుతో పిలిపించి వారిని పిట్టల్లా కాల్చి చంపారని గర్తుచేశారు. తరువాయి 3 వ పేజీలో

### నవ దంపతులను ఆశీర్వదించిన

## ఖమ్మం సుడా చైర్మన్

ఖమ్మం కార్పొరేషన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని మమత రోడ్ ఈ.ఆర్.ఆర్ రిసార్ట్స్ నందు వేముల వెంకట సతీష్ సునీత్ల కుమార్తె వివాహానికి, ఖమ్మం రూరల్ మండలంలోని వెంకటగిరి క్రాస్ రోడ్ శ్రీ హర్ష కన్వెన్షన్ హాల్ నందు మదూరి వీర ప్రసాద్ర రావు విజయలక్ష్మి గార్ల కుమార్తె వివాహానికి,బైపాస్ రోడ్ టి.సి.వి రెడ్డి కళ్యాణ మండపం నందు మామిళ్ళ యాకా రెడ్డి అరుణ గార్ల కుమార్తె వివాహానికి హాజరై నవ దంపతులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మంత్రి గారి పి.ఏ చిరుమామిళ్ల రవి కిరణ్. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్, మాదురి ప్రసాద్, సుడా డైరెక్టర్ సంజీవ్ రెడ్డి, నాయకులు రవి కాంత్, నాగేశ్వర రావు, జాని, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా షర్మిల బర్త్‌డే


ఖమ్మం కార్పొరేషన్, కెరటం న్యూస్



ఖనాపురం ప్రశాంతి నగర్ వైస్సార్ తెలంగాణ పార్టీ ఆఫీస్ నందు ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జి తుంపాల కృష్ణమోహన్ అధ్యక్షతన వైఎస్ఆర్ షర్మిల బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి బర్త్డే విషెస్ ను తెలియజేశారు . ఈ కార్యక్రమంలో భాగంగా తల సేమియా పిల్లలకు కొరకు రక్తాన్ని సేకరించి అందజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి యొక్క అడుగుజాడలో నడుస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తూ రథసారథిగా ఉంటూ తనదైన శైలితో పార్టీ కార్యకర్తలను, అభిమానులను కాపాడుకుంటూ వస్తు నమ్ముకున్న వారికి వెన్న అంటూ ఉంటూ వస్తున్న డైనమిక్ లీడర్ షర్మిల అక్క అని కొనియాడారు. అక్క గొప్ప సంకల్పం, దీరత్వం ఉన్న నాయకురాలు మరియు తెలంగాణ ప్రజల ఆశా జ్యోతి, ఆ దేవుడి దీవెనలు ప్రజల ఆశీస్సుల ఎల్లవేళలలో ఉంటాయని అలాగే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుదీర్, నగర అధ్యక్షుడు తుమ్మా అప్పిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఆలస్యం సుధాకర్, ఖమ్మం బూత్ కన్వీనర్ మర్రి శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, ఆలస్యం రవి, యాకా లక్ష్మీ, గణపరవు సురేష్, సుధాకర్, అరుణ పాల్గొన్నారు.

# తెలంగాణపై విషం చిమ్మొద్దు...

2వ పేజీ తరువాయి





వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక మందిని ఎన్‌కౌంటర్‌లు చేసిన రికార్డు దక్కించుకున్నారని తాతా మధుసూదన్ మండిపడ్డారు. మీ అన్న ఎన్నికల ముందు రాజధాని పేరుతో మాటలు వల్లెవేసి ప్రజలను ఏమార్చి ఓట్లు పొంది, తీరా అధికారం వచ్చిన తరువాత మూడు రాజధానుల అంశం తెరమీదకు తెచ్చి, ఏపీ ప్రజలను నిలువునా మోసం చేశాడనీ, మాట ఇస్తే మడమ తిప్పబోమని చెపుతూ రాజధానుల అంశంలో ముమ్మాటికీ ఏపీ ప్రజలకు ఇచ్చిన మాట తప్పలేదా ? అని ప్రశ్నించారు. వైఎస్ హయాంలోనే తెలంగాణలో ఖరీదైన బయ్యారం ప్రాంతంలోని అత్యంత విలువైన ఐరన్‌ఓర్ ఖనిజ నిక్షేపాలను తరలించుకుపోలేదా? అని ప్రశ్నించారు. రక్షణ స్టీల్ ప్లాంట్ పేరుతో వనరుల దోపిడీకి పాల్పడి ఏపీకి తరలించలేదా? అని ప్రశ్నించారు. సీమాంధ్ర నాయకుల పాలనలో పాలేరు ప్రాంతం ఏబ్భైఏండ్లుగా అరిగోస కష్టాలు పడలేదా? అని గుర్తుచేశారు. నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సాగునీటి ప్రాజెక్టుల పేరుతో పెద్దఎత్తున దోపిడీకి పాల్పడలేదా? అని ప్రశ్నించారు. ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా నీరు తెస్తానని మాటలు చెప్పి, కోట్లాది రూపాయలతో కాలువలు తవ్వించి చుక్కనీరు రాకుండా చేసి కాంట్రాక్టర్ల జేబులు నింపి, తెలంగాణ ప్రజల నోట్లో మట్టికొట్టలేదా? అన్నారు. ఎన్నికోట్లు ఖర్చుచేసినా ఎస్ఆర్ఎస్పీ కాలువల్లో చుక్కనీరు రాకపోగా సర్కారు తుమ్మలు మొలిచాయని ఘాటుగా స్పందించారు.

### స్వరాష్ట్రంలో సంక్షేమం పరిఢవిల్లుతోంది..

అనేక ఆశలు, ఆకాంక్షలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ఎనిమిదేళ్లుగా సంక్షేమంలో పరిఢవిల్లుతోందని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే డెబ్బైఏండ్లుగా సాగునీరు, తాగునీరు లేక అల్లాడుతున్న పాలేరు ప్రాంత ప్రజలకు సీఎం కేసీఆర్ భక్తరామదాసు ప్రాజెక్టును మంజూరు చేసి అతితక్కువ కాలంలోనే రూ.500కోట్ల వ్యయంతో సాగునీటి ప్రాజెక్టును పూర్తిచేసిన ధీశాలి అంటూ కీర్తించారు. కోట్ల మంది ప్రజలకు ప్రధాతగా నిలుస్తూ లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి రికార్డు సృష్టించారని అన్నారు. 75ఏండ్ల స్వతంత్ర భారతావనిలో తెలంగాణ ప్రాంత గతిని మార్చిన గొప్ప దార్శనికుడు సీఎం కేసీఆర్ అని కీర్తించారు. అదే పాలేరు నియోజక వర్గంలోని పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న పాలేరు పాత కాలువ ఆధునికీకరణకు ఏకంగా రూ.75కోట్లు వెచ్చించి నవీకరణ చేయించి అద్భుతమైన సాగునీటి వనరులను సమకూర్చారని అన్నారు. సీఎం కేసీఆర్‌ను విమర్శించే కనీస అర్హత కూడా షర్మిలకు లేదని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ స్పష్టం చేశారు. ఒక వేళ షర్మిల బీజేపీ ఉచ్చులో పడి తెలంగాణపై మాటలు పేలినా, విషం చిమ్మినా ప్రజలు క్షమించరని గుర్తుచేశారు. అంతేకాదనీ, మరోమారు నర్సంపేట ఘటన పునరావృతం అవుతుందని హెచ్చరించారు. నోరు, మాట అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. కేసీఆర్ నియంత అయితే మీరు ఇక్కడ ఇంత స్వేచ్ఛగా ఉండేవారా..? అని ప్రశ్నించారు. మీ అన్న జగన్ పులివెందులలో ఒక ప్రాంతీయ పార్టీ పెట్టుకుని, ప్రచారం చేసుకుంటానంటే కేసీఆర్‌లా అనుమతించగలడా తేల్చుకోవాలన్నారు. మీరు బీజేపీ ఇచ్చిన స్క్రిప్టును చదివితే తెలంగాణ బిడ్డల ఉసురుతగులుతుందన్నారు. ఇకనైనా తెలంగాణలో ఉంటూ విషం చిమ్మే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.




### షర్మిల నిజస్వరూపం తెలిసిపోయింది..

### జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

ఇప్పటి వరకూ ముసుగుతో ప్రచారం చేసుకున్న వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల అసలు రూపం బయటపడిందనీ, ఆమె మాటలు నమ్మి మోసపోయే స్థితిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాప్రజలు లేరని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. శనివారం ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయంగా, సామాజికంగా ఎంతో చైతన్యవంతమైన జిల్లా అనీ, ఇలాంటి జిల్లాలో మీ ఆటలు సాగవని, మీ కుట్రలకు ఫుల్‌స్టాప్ పెట్టడానికి ఉమ్మడి జిల్లా ప్రజలు సిద్ధంగా ఉన్నారని కమల్‌రాజు చురకలంటించారు. పవిత్రమైన బైబిల్ చేతపట్టుకుని మతోన్మాద బీజేపీతో అంటకాగుతూ వైఎస్ ఆశయానికి భిన్నంగా బీజేపీ పంచన చేరారని మండిపడ్డారు. మీరు బీజేపీతో పెట్టుకున్న రహస్య ఒప్పందంతో వైఎస్ఆర్ ఆత్మ ఘోషిస్తుందన్నారు. వైఎస్ ఆత్మ షర్మిల, విజయమ్మలను క్షమించదని జడ్పీ చైర్మన్ కమల్‌రాజు మండిపడ్డారు. తాత్కాలి కంగా మీరు కూలీలను పిలిపించుకుని చప్పట్లు కొట్టించుకోవచ్చుకానీ, ఈ జిల్లాలో మీ గురించి పట్టించు కునేవారు ఉండరని అన్నారు. ముమ్మాటికీ బీజేపీ పంచన చేరిన షర్మిల చివరికి బలిపశు వుగా మారిపోక తప్పదని అన్నారు. తెలంగాణ ఖ్యాతిని దేశంలోనే కీర్తించేలా చేస్తూ సంక్షేమంలో స్వర్ణయుగంలా మార్చిన సీఎం కేసీఆర్‌ను విమర్శించి పెద్దవాళ్లమని అనుకుంటే అది మీ గ్రహపాటుగా భావించాల్సి ఉందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు మీకు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. మీ మాటలు నమ్మి మోసపోయే ప్రజానీకం తెలంగాణలో ఎక్కడా లేరని కమల్‌రాజు తేల్చి చెప్పారు. విలేకరుల సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం గారు, జడ్పీ చైర్మన్ కమల్ రాజు గారు, ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, కూసుమంచి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, జిల్లా యువజన అధ్యక్షులు కృష్ణ చైతన్య, రైతు సమన్వయ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు, ఖమ్మం రూరల్ జడ్పిటిసి వైవి ప్రసాద్, ఉద్యమకారులు శేషు, వెంకటరమణ, సుబ్బారావు, పగడాల నరేందర్, శ్రీను, వెంకటేష్, ఆసిఫ్, నాగుల్ మీరా మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా పేదలకు అండ

## సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**




పేద ప్రజల కోసమే ఎర్రజెండా పుట్టిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు ఈరోజు ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశం పత్తిపాక నాగ సులోచన అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే పార్టీ సిపిఎం పార్టీ అని ప్రజా సమస్యలు ఎక్కడుంటే అక్కడ కమ్యూనిస్టులు ఉంటారని ఆ సమస్యల పరిష్కారం అయ్యేవరకు ఎర్రజెండా పనిచేస్తుందని అని ఆయన అన్నారు అలాగే డిసెంబర్ 29న జరిగే గొప్ప బహిరంగ సభను ప్రజలందరూ జయప్రదం చేయాలని కార్మిక వర్గం అంతా దాంట్లో పాల్గొనాలని మనమంతా కేరళ ముఖ్యమంత్రి విజయన్ గారికి లక్షలాదిగా తరలివచ్చి స్వాగతం పలకాలని ఆయన ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, వై విక్రం, సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, సిపిఎం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజనేపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, కార్పొరేటర్ ఎర్ర గోపి, తుషాకుల లింగయ్య, షేక్ హిమాం, శీలం వీరబాబు, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా నాయకులు ముదాం శ్రీనివాసరావు, సిపిఎం 3 టౌన్ నాయకులు ఎస్కే బాబు, షేక్ మస్తాన్, రంగు హనుమంత చారి, సారంగి పాపారావు, వేల్పుల నాగేశ్వరరావు, గబ్బెటి పుల్లయ్య, ఎర్ర మల్లికార్జున్, చీకటిమల్ల శ్రీనివాసరావు, నాయిని నరసింహారావు, ఎస్కే కాసిం, పోతురాజు జార్జి తదితరులు పాల్గొన్నారు.

## నేడే టియుడబ్ల్యూజే

# జిల్లా మహాసభలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



ఖమ్మంలో సమావేశమైన జర్నలిస్టు యూనియన్ నాయకులు

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లాల 3వ మహాసభలు ఆదివారం ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్ లో జరగ నుందని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు నిచ్చారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో శనివారం జరిగిన జర్నలిస్టు ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఎంతో గొప్పగా జరగనున్న ఈ మహాసభలకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆకుతోట ఆదినారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, చిర్రా రవి, రామకృష్ణ ఉపేందర్, సంతోష్, శెట్టి రజినీకాంత్, గుద్దేటి రమేష్ బాబు, బాలబత్తుల రాఘవ, యలమందల జగదీష్, అమరవరపు కోటేశ్వరరావు, టీఎస్ చక్రవర్తి, పిన్నెల్లి శ్రీనివాస్, కొరకొప్పుల రాంబాబు, జానీపాషా, కెవి, సంతోష్, అశోక్, ఉత్కంఠం శ్రీనివాస్, మెట్రో నాగేశ్వరరావు, గోపి, శ్రీధర్, మోహన్, వెంకట్ రెడ్డి, కృష్ణ, రవి, జీవన్ రెడ్డి, పానకాలరావు, వెంపటి నాయుడు పాల్గొన్నారు.

## టీఎన్జీవో భవనాలకు ఎంపీ వద్దిరాజు

# రూ.15 లక్షలు మంజూరు

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 17, కెరటం న్యూస్

టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్,ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్ ల విజ్ఞప్తి మేరకు ఖమ్మం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గారు టీఎన్జీవోస్ మినీ ఫంక్షన్ హాల్,మిటింగ్ హాల్ అభివృద్ధి నిర్మాణ పనులకు ఎంపీ నిధుల నుంచి రూ.15 లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ గారు మాట్లాడుతూ టీఎన్జీవో మినీ ఫంక్షన్ హాల్,మీటింగ్ హాల్ అభివృద్ధికి అడిగిన వెంటనే మిత్రులు రాజ్య సభ ఎంపీ శ్రీ వద్దిరాజు రవిచంద్ర గారు స్పందించి నిధులు మంజూరు చేసినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ టీ ఎన్ జీ ఓ యూనియన్ ఖమ్మం జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందగిరి శ్రీను,జిల్లా బాధ్యులు బుద్దా రామకృష్ణ , పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## నియోజక వర్గ సమస్యలపై

# కలెక్టర్‌తో జడ్పీ చైర్మన్ భేటీ




ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 17, కెరటం న్యూస్

మధిర నియోజకవర్గంలోని పలు ముఖ్యమైన సమస్యల పరిష్కారం కోసం శనివారం ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌ను జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ప్రత్యేకంగా కలుసుకుని చర్చించారు. ప్రధానంగా ఎర్రుపాలెం, బోనకల్, ముదిగొండ మండలాల్లో పలు సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సమావేశం అయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి జిల్లా కలెక్టర్ దృష్టికి పలు పెండింగ్ సమస్యలు తీసుకెళ్లిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆయా సమస్యలపై ప్రజాప్రతినిధుల సమక్షంలో మాట్లాడి వారికి అండగా నిలిచారు. కాగా కమల్‌రాజు సూచనలతో సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం, బోనకల్, ముదిగొండ మండలాల్లో ఉన్న సమస్యలపై ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి మండలాల్లో పెండింగ్ లో ఉన్న రెవెన్యూ, మిస్సింగ్ సర్వే నంబర్స్, పట్టాదారు పాసు బుక్ తదితర సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ కమల్ రాజు వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### నవదంపతులకు కమల్‌రాజు ఆశీర్వాదం..

బోనకల్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న దారగాని నారాయణ కుమార్తె వివాహానికి మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకుల తో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



# పలువురికి ఎంపీ నామ పరామర్శ



ప్రముఖ వ్యాపారవేత్త మేళ్లచెర్వు వెంకటేశ్వరరావును పరామర్శిస్తున్న ఎంపీ నామ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్


బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఖమ్మం నియోజవర్గం లోని ఖమ్మం కార్పొరేషన్, రఘునాథపాలెం తో పాటు ముదిగొండ తదితర మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఖమ్మం వర్తక సంఘం నాయకులు, నగర ప్రముఖ వ్యాపార వేత్త మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు అన్నయ్య శనివారం మృతి చెందారు. ఈ సందర్భంగా మెళ్ళచెర్వును, వారి అన్నయ్య కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు. ఖమ్మం ఖిల్లాలో సూడా డైరెక్టర్ ఖాదర్ బాబు మాతృమూర్తి చనిపోయారు. వారి కుటుంబాన్ని కూడా నామ ఈ సందర్భంగా పరామర్శించారు.అనంతరం రఘునాథపాలెంలో చావా బోసుబాబు-విద్యాధరి దంపతుల ఇంటికెళ్లి నూతన వధూ వరులను ఆశీర్వదించారు. వెలుగు మట్లలో కొంజేటి ప్రభాకర్ రావు దంపతుల ఇంటికెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎస్ ఆర్ కన్వెన్షన్ లో ఇంటూరి రవికుమార్ కుమారుడి వివాహానికి హాజరయ్యారు. గుసుగుంట్ల శ్రీనివాస్ గౌడ్ కుమార్తె వివాహానికి, ధనియాకుల చిన్నవీరస్వామి దంపతుల కుమార్తె వివాహానికి నామ హాజరై, నూతన జంటలను ఆశీర్వదించారు. కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మైనార్టీ నాయకులు ఖమర్, సౌకత్ అలీ, పాకాలపాటి శేషగిరి, పార్టీ డివిజన్ నాయకులు, చిత్తారు సింహాద్రి యాదవ్, గొడ్డేటి మాధవరావు, చీకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


## నవ దంపతులకు

# ఎమ్మెల్సీ తాతా మధు ఆశీర్వాదం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రిండిపోలు గ్రామవాసులు మాజీ ఎంపిటిసి చామకూరి సురేంద్రనాథ్ నారాయణమ్మ కూతురి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులైన ఉదయశ్రీ, నిరంజన్‌ను ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆశీర్వదించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మామిళ్లగూడెం వివిసి ఫంక్షన్ హాల్ నందు పగడారపు వెంకటేశ్వర్లు శిరోమణి కూతురి వివాహ వేడుకు హాజరైన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ నూతన వధూవరులు శ్రావ్య, పృథ్వి చౌదరిలను ఆశీర్వదించారు. మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చుంచు విజయకుమార్, ముత్యాల వెంకట అప్పారావు, రవీందర్, చామకూరి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.





## నూతన దంపతులకు

# బాణోత్ మదన్ లాల్ ఆశీర్వాదం

వైరా, డిసెంబర్ 17, కెరటం న్యూస్

వైరా మున్సిపాలిటీ పరిధిలో అయ్యప్ప స్వామి గుడి సమీపంలో జరిగిన కొత్తపల్లి వారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నా వైరా మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్ లాల్ నూతన దంపతులైన నవీన్ శ్రీకాళ దంపతులను అశిర్వాదించారు. ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గా ప్రసాద్, కొత్త వెంకటేశ్వరరావు, విలాసాగరం నరేష్, విలాసాగరం మౌనిక, గుజ్జర్లపుడి దేవరాజు, నారపొగు కిరణ్, బోస్, కొమ్ము సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## విభజించడాన్ని వ్యతిరేకిస్తూ

# భద్రాచలం బందు కు పిలుపునిచ్చిన సిపిఎం



**భద్రాచలం కెరటం న్యూస్**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పట్టణం ఇప్పటికే పాలకుల నిర్లక్ష్యం వలన తీవ్రంగా నష్టపోయిందని, మరలా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలాన్ని మూడు గ్రామపంచాయతీలుగా విభజించటాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు 19వ తేదీన సోమవారం భద్రాచలం బందుకు పిలుపు నిచ్చారు. పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సమావేశం స్థానిక సిపిఎం పార్టీ ఆఫీసులో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణ విభజన పేరుతో నియోజకవర్గంలోని నాలుగు మండలాలను ఏపీలో కలిపారని, జిల్లాల విభజన పేరుతో వాజేడు, వెంకటాపురం రెండు మండలాలను ములుగు జిల్లా లో కలిపారని విభజనలో భాగంగా భద్రాచలం పట్టణము లోని శ్రీరామ్ నగర్ కాలనీ, రాజుపేట లోని కొంత భాగం జగదీష్ కాలనీలోని కొంత భాగం సుందరయ్య కాలనీలోని కొంత భాగాన్ని ఎటపాక మండలంలోని కలిపి భద్రాచలాన్ని ఒక కుగ్రామముగా మార్చి అభివృద్ధికి నోచుకోకుండా చేసినారని విమర్శించారు. ఇది చాలదన్నట్లుగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలాన్ని 3 పంచాయతీలుగా విభజించి భద్రాచలం యొక్క చారిత్రకతను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నిర్ణయాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి భద్రాచలాన్ని మేజర్ గ్రామపంచాయతీ గానే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి 19వ తేదీన సోమవారం బందుకు పిలుపునిస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో దీనిపై అన్ని పక్షాలను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని ఈనెల 28వ తేదీన భద్రాచలం వస్తున్న భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ గారిని కలిసి వివరించి దరఖాస్తు ఇస్తామన్నరు. కావున పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా బందుకు సహకరించాలని బందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, వైవి రామారావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# 21న జరిగే భహిరంగ సభను జయప్రదం చెయండి

**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాచలం తెలుగుదేశం పార్టీ సమన్వయ సమావేశం భద్రాచలం నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం భద్రాచలంలోని దత్త రెసిడెన్సి నందు జరిగింది ఈ సమావేశ ఉద్దేశ్యము 21 12 2022 ఖమ్మంలో జరిగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరిగే బహిరంగ సభకు భద్రాచలం డివిజన్లోని 5 మండలాల నుండి సుమారుగా 2000 మంది కార్యకర్తలని తరలించాలని ఈ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది ఈ సమావేశం మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ సమన్వయకర్త కొడాలి శ్రీనివాస్ నాయకత్వంలో ఆయన అధ్యక్షతన జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే కరకట్ట నిర్మించడం జరిగిందని సెంట్రల్ లైటింగ్ భద్రాచలంలో పెట్టింది అలాగే ప్రతి ఒక్క మండలంలో సిమెంట్ రోడ్లు అనేక రకాలైన అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిందని అభిప్రాయపడ్డారు సీనియర్ తెలుగుదేశం నాయకులు కుంచాల రాజారాం మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేదని చెప్పే నాయకులకు భద్రాచలంలో తెలుగుదేశం పార్టీ ఉందా లేదా అని స్థానిక శాసనసభ్యులు భద్రాచలం ఎమ్మెల్యే



పొదెం వీరయ్య ని అడిగి తెలుసుకోమని తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉందా లేదా అని వచ్చిన కార్యకర్తలకు స్పష్టం చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండలం ప్రెసిడెంట్ మరియు సెక్రటరీ చర్ల మండలం ప్రెసిడెంట్ సెక్రటరీ వెంకటాపురం మండలం ప్రెసిడెంట్ సెక్రటరీ వాజేడు మండలం ప్రెసిడెంట్ సెక్రటరీ అలాగే నూతనంగా తెలుగుదేశం సభ్యత్వం తీసుకున్న నవ యువకుడు శశిధర్ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు 27 మంది సోదరులు కొడాలి శ్రీనివాస్ కుంచాల రాజారాం షేక్ అజీమ్ అబ్బినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# 50వ వసంతంలోకి పౌర హక్కుల ఉద్యమం



**భద్రాచలం కెరటం న్యూస్**

డిసెంబర్ 24న గుంటూరులో జరుగు పౌర హక్కుల సంఘం 50 వసంతాల ప్రారంభ సభను జయప్రదం చేయాలని పౌర హక్కుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా సభ్యులు దుర్గా రెడ్డి కోరారు. ఈ సందర్భంగా 50 వసంతాల గోడ పోస్టర్ కరపత్రాన్ని కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముఖ్య అతిధి గా పాల్గొన్న కే .రవి అడ్వకేట్ మాట్లాడుతూ పౌర హక్కుల సంఘం పౌర ప్రజాస్వామ్యత హక్కుల పరిరక్షణ ప్రస్థానంలో 49 వసంతాలు పూర్తిచేసుకుని 50 వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంలో డిసెంబర్ 24న గుంటూరులో 50 వసంతాల ప్రారంభ సభను గుంటూరు మెడికల్ కాలేజ్ ఎదురుగా ఎన్జీవో కళ్యాణ మండపంలో జరుపుకుంటున్నదని, డిసెంబర్ 2023 వరకు దశలవారీగా అనేక రూపాలలో 50 వసంతాల కార్యక్రమాలను పౌర హక్కుల సంఘం తెలంగాణ ఆంధ్ర రాష్ట్ర సంయుక్త కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టామని పౌర ప్రజాస్వామ్యవాదులు కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. పౌర హక్కుల సంఘం యాభై వసంతాల ప్రారంభ కార్యక్రమంలో ప్రభుత్వ అణచివేత పౌరహక్కులు అనే అంశంపై హక్కుల కార్యకర్త బేల భాటియా , మతోన్మాదం పౌర హక్కులు అనే అంశంపై కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, 50 ఏళ్ల పౌరహక్కుల సంఘం ప్రస్థానం అనే అంశంపై పౌర హక్కుల సంఘం సమన్వయ కమిటీ కన్వీనర్ క్రాంతి చైతన్య తదితరులు ఉపన్యసిస్తారని, ఈ కార్యక్రమానికి పౌర ప్రజాస్వామ్యవాదులు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. గోడ పోస్టర్ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు పొంగులేటి ఆశీర్వాదం

**ఖమ్మం బ్యూరో : కెరటం న్యూస్**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంజిల్లాలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలంలోని రామలీల ఫంక్షన్ హాల్, ఖమ్మం నగరంలోని గణేష్ గార్డెన్స్, ఎస్.ఆర్. కన్వెన్షన్, వైరా మండలంలోని శాంతినగర్, సత్రంబజార్, తల్లాడ మండలంలోని ఆర్.బి. గార్డెన్స్, సత్తుపల్లి మండలంలోని ఎం.ఆర్. గార్డెన్స్, వేంసూరు మండలంలోని కందుకూరు గ్రామాల్లో జరిగిన పలు వివాహా వేడుకలకు హాజరైయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండునూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

# నూతన దంపతలను ఆశీర్వాదించిన మల్లు భట్టి



**ఖమ్మం బ్యూరో : కెరటం న్యూస్**

వైరా మున్సిపాలిటీ పరిధిలో వాసవి కళ్యాణ మండపంలో జరిగిన మన్నెం వారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నా మధిర శాసన సభ్యులు సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క నూతన దంపతులైన నికిత కార్తీక్ దంపతులను అశిర్వాదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ మాలోతు రాందాస్ నాయక్ పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు మండల కన్వీనర్ శీలం వెంకట నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యడ్లపల్లి వీరయ్య చౌదరి వైరా మండల బీసీ సెల్ అధ్యక్షుడు చప్పిడి వెంకటేశ్వరరావు వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షు పమ్మి అశోక్ ఏదునూరి శ్రీను వాడపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ షర్మిల బర్త్డే వేడుకలు

**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖనాపురం ప్రశాంతి నగర్ వైస్సార్ తెలంగాణ పార్టీ ఆఫీస్ నందు ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జి తుంపాల కృష్ణమోహన్ అధ్యక్షతన వైఎస్ఆర్ షర్మిల బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి బర్త్డే విషెస్ ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల సేమియా పిల్లలకు కొరకు రక్తాన్ని సేకరించి అందజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి యొక్క అడుగుజాడలో నడుస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తూ రథసారథిగా ఉంటూ తనదైన శైలితో పార్టీ కార్యకర్తలను, అభిమానులను కాపాడుకుంటూ వస్తు నమ్ముకున్న వారికి వెన్న అంటూ ఉంటూ వస్తున్న డైనమిక్ లీడర్ షర్మిల అక్క అని కొనియాడారు. అక్క గొప్ప సంకల్పం, దీరత్వం ఉన్న నాయకురాలు మరియు తెలంగాణ ప్రజల ఆశా జ్యోతి, ఆ దేవుడి దీవెనలు ప్రజల ఆశీస్సుల ఎల్లవేళలలో ఉంటాయని అలాగే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుదీర్, నగర అధ్యక్షుడు తుమ్మా అప్పిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఆలస్యం సుధాకర్, ఖమ్మం అసెంబ్లీ పోలింగ్ బూత్ కన్వీనర్ మర్రి శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, ఆలస్యం రవి, యాకా లక్ష్మీ, గణపరవు సురేష్, సుధాకర్, అరుణపాల్గొన్నారు .

